# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

శుక్రవారం, ఆగస్టు 9, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఐదుగురు అధికారులకు డీజీపీలుగా పదోన్నతి

హైదరాబాద్: రాష్ట్రంలో ఐదుగురు అదనపు డీజీ స్థాయి అధికారులకు డీజీపీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందినప్పటికీ వారిని ప్రస్తుతం పనిచేస్తున్న స్థానాల్లోనే కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హైదరాబాద్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి, నిఘా విభాగాధిపతి



2లో



# బంగారుకొండకు వెండి దండ

**ఈసారి నీరజ్‌కు రజతం**

**స్వర్ణంతో పాక్ అథ్లెట్ అర్షద్ సంచలనం**

పారిస్: ఆశలు పెట్టుకున్న క్రీడాకారులు చాలామంది ముందే నిష్క్రమించారు. కొందరు పతకానికి చేరువగా వెళ్లి నిరాశ పడ్డారు. ఒలింపిక్స్ చివరి దశకు వచ్చినా భారత్ ఖాతాలో ఉన్నది నాలుగే కాంస్యాలు. ఈ స్థితిలో చూపూ ఆశా బల్లెం వీరుడు నీరజ్ చోప్రా మీదే. టోక్యోలో సంచలన ప్రదర్శనతో స్వర్ణం గెలిచి చరిత్ర సృష్టించిన అతను.. మరోసారి పసిడి సాధించి దేశాన్ని సంబరాల్లో ముంచెత్తుతాడని అభిమానుల్లో ఎన్నో ఆశలు. అంచనాలను అందుకుంటూ నీరజ్ ఉత్తమ ప్రదర్శనే చేశాడు. రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ సహా మేటి క్రీడాకారులను వెనక్కి నెట్టాడు. కానీ అనూహ్యంగా పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ ఎవ్వరూ అందుకోలేనంత దూరం బల్లేన్ని విసిరి అందరినీ విస్మయంలో ముంచెత్తాడు. స్వర్ణం ఎగరేసుకుపోయాడు. దీంతో నీరజ్ రజతంతో సంతృప్తిచెందక తప్పలేదు. ఈసారి పసిడి గెలవకపోయినా.. ఒలింపిక్స్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం, రజతం గెలిచిన తొలి భారత క్రీడాకారుడిగా నీరజ్ చరిత్ర సృష్టించాడు.

## పట్టు వదిలేసింది

**రెజ్లింగ్‌కు వినేశ్ వీడ్కోలు**



ఆమె జీవితమే ఓ సవాళ్ల ప్రయాణం. ఎన్నో అడ్డంకులు. కానీ ఏనాడూ ఆమె ఆగిపోలేదు. పట్టుబట్టి సాగింది. కెరీర్‌ను ప్రమాదంలోకి నెట్టిన గాయాలను దాటింది. మహిళా రెజ్లర్లకు న్యాయం కోసం ఉద్యమాన్ని నడిపించింది. ఒలింపిక్స్‌లో పతకం కోసం ఆఖరి వరకూ పోరాడింది. కానీ చిరకాల కోరిక అందినట్లే అంది చేజారడంతో.. ఇక పోరాటాన్ని కొనసాగించే బలం లేదని ఆమె పట్టు వదిలేసింది.

# హాకీ జట్టు అదుర్స్



**సెమీస్‌లో 2-1తో స్పెయిన్‌పై విజయం**

**శ్రీజేశ్‌కు ఘనంగా వీడ్కోలు**

మన జట్టు ఫైనల్ చేరలేదని నిరాశ చెందిన భారతావనికి గొప్ప ఊరట. అర్హతే సాధించలేని స్థితి నుంచి, అడుగున ఎక్కడో నిలిచే దశ నుంచి, ఆదరణ కోల్పోయిన స్థితి నుంచి పుంజుకుంటూ టోక్యోలో కంచు మోగించి నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన హాకీ జట్టు.. అదే ప్రదర్శనను పునరావృతం చేసింది. టోక్యోలో తమ ప్రదర్శన గాలి వాటమేమీ కాదని నిరూపిస్తూ నిలకడైన ఆటతో మెరుగవుతూ వచ్చిన హాకీ జట్టు.. గత ప్రాభవాన్ని అందుకునే దిశగా మరో అడుగు ముందుకేసింది. అదిరే ఆటతో పారిస్‌లోనూ మెరిసింది. పతక కరవుతో నిరాశలో ఉన్న దేశానికి కాంస్య పతకాన్ని అందించింది.

# ప్రపంచానికి గమ్య స్థానంగా హైదరాబాద్

న్యూయార్క్, ఆగస్టు 8: తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలు ప్రముఖ కంపెనీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమవుతూ బిజీగా గడుపుతున్నారు. ఈ పర్యటనలో భాగంగానే ఆర్థిక కార్యకలాపాల్లో అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన డల్లాస్ లోని చార్లెస్ స్క్వాబ్ కేంద్ర కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. హైదరాబాదులో ఈ సంస్థ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ చర్చల్లో చార్లెస్ స్క్వాబ్ సంస్థ ఎగ్జిక్యూటివ్స్ డెన్నిస్ హౌవార్డ్, రామ బొక్క పాల్గొన్నారు.ముఖ్యమంత్రితో సంస్థ ప్రతినిధులు జరిపిన చర్చలు ఫలవంతమైనట్లు ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. భారత్ లో ఈ సంస్థ తొలి టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనల పట్ల సంస్థ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ కార్యకలాపాలను హైదరాబాదులో నెలకొల్పేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతోపాటు వసతులు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.ప్రభుత్వం నుంచి వచ్చిన సానుకూల స్పందనల పట్ల స్క్వాబ్ సంస్థ ప్రతినిధులు హర్షాన్ని వ్యక్తం చేశారు. సెంటర్ ను హైదరాబాదులో ఏర్పాటుకు సంబంధించి తుది అనుమతులు రావాల్సి ఉందని, ఈ మేరకు చర్యలను వేగవంతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు. కొద్దిరోజుల్లోనే భారత్ కు ప్రతినిధుల బృందాన్ని పంపిస్తామని ఈ సందర్భంగా సీఎంకు హామీ ఇచ్చారు. ఆర్థిక సేవల్లో చార్లెస్



స్క్వాబ్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

### ప్రపంచానికి గమ్య స్థానంగా హైదరాబాద్

హైదరాబాద్ ప్రపంచానికి గమ్యస్థానంగా ఉందని, పెట్టుబడులు పెట్టేందుకు అనువైన ప్రదేశమని సీఎం రేవంత్ రెడ్డి చార్లెస్ స్క్వాబ్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. సంస్థ ఏర్పాటుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం నుంచి

- మిగతా 2వ పేజీలో



## బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వ సారథిగా యూనస్ ప్రమాణం

ఢాకా: బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరింది. ప్రభుత్వ సారథిగా నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మహమ్మద్ యూనస్ (84) ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష కార్యాలయం 'బంగభబన్'లో నిర్వహించిన కార్యక్రమంలో యూనస్‌తో దేశాధ్యక్షుడు మొహమ్మద్ షహబుద్దీన్ ప్రమాణం చేయించారు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమిస్తున్నట్లు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ప్రకటన వెలువరించారు. నేటి ఉదయం ఫ్రాన్స్ నుంచి ఢాకాకు చేరుకున్న యూనస్.. ఈమేరకు ప్రమాణ స్వీకారం చేశారు.

## అంగన్‌వాడీ కొలువుల జాతర

**త్వరలో 11 వేల పోస్టుల భర్తీ**

**మహిళా సంరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు: మంత్రి సీతక్క**



హైదరాబాద్: రాష్ట్రంలో 11 వేల అంగన్‌వాడీ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు. 15 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లే (నర్సరీ) స్కూళ్లు ప్రారంభిస్తామని చెప్పారు. గురువారం తన శాఖల స్థితిగతులు, పాలన తీరు, నూతన ఆలోచనలు, వాటి కార్యాచరణ, ఇతర అంశాలను సీతక్క వివరించారు. వచ్చే నాలుగేళ్లలో ప్రతి పల్లెకు తారురోడ్లు, వాగులపై వంతెనలు నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల పల్లెల్లో ప్రగతి కుంటుపడిందని, నిధుల కొరత తీవ్రంగా ఉందని, వాటిని అధిగమించి ముందుకు వెళ్తున్నామని తెలిపారు.



## త్వరలోనే కొత్త రేషన్, ఆరోగ్య శ్రీ కార్డులు

**15తో రుణమాఫీ పూర్తి చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**సీతారామ పనుల పరిశీలన**

సత్తుపల్లి, ఆగస్టు8: గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రానికి రూ. 7. 19లక్షల కోట్ల అప్పులున్నాయని, తమ ప్రభుత్వం అసలు, వడ్డీ కింద ప్రతి నెలా సుమారు రూ. 6వేల కోట్లు బ్యాంకులకు చెల్లిస్తోందని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనిసవారెడ్డి చెప్పారు. రూ. 31వేల కోట్ల రుణ మాఫీ చేసే స్థితిలో రాష్ట్రం లేకపోయినా రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఆగస్టు 15తో రైతు రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. - మిగతా 2వ పేజీలో



# సాగర్ గేట్లన్నీ ఓపెన్..

**26గేట్లు ఎత్తి 4లక్షల క్యూసెక్కుల విడుదల**

**ప్రస్తుతం 3.74 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

**కడలి దిశగా గోదావరి, కృష్ణమ్మ పరుగులు**

**సముద్రంలో కలిసిన 1,756 టీఎంసీలు**

హైదరాబాద్/నాగార్జునసాగర్, ఆగస్టు 8: కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టులన్నీ నిండుగా ఉండటంతో వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు వదిలేస్తున్నారు. శుక్రవారం నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తింది. ప్రాజెక్టులోకి 3,74,304 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా.. మొత్తం 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుదుత్పత్తి, కుడి, ఎడమ కాల్వలు, అన్ని మార్గాల ద్వారా జలాశయం నుంచి మొత్తం 4,02,098 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. ఎగువన ఉన్న శ్రీశైలానికి 3,54,761 క్యూసెక్కుల వరద చేరుతోంది.

ఇటు ఎగువ గోదావరిలో మహారాష్ట్రలోని జైక్వాడి నుంచి శ్రీపాద ఎల్లంపల్లి దాకా ప్రాజెక్టులకు నాలుగు అంకెల వరదే కొనసాగుతోంది. 102.732 టీఎంసీల సామర్థ్యమున్న జైక్వాడిలో ప్రస్తుతం 45.45 టీఎంసీలే ఉండగా.. ప్రస్తుతం ప్రాజెక్టుకు 8,044 క్యూసెక్కుల వరద వస్తోంది. మంజీరా నదిపై ఉన్న సింగూరుకు 1,445 క్యూసెక్కులు, నిజాంసాగర్‌కు 400 క్యూసెక్కులు, ప్రధాన గోదావరిపై ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు 6,150 క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టుకు 6,150 క్యూసెక్కులు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 8,816 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది.






# కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి

**జీవో నెంబర్ 51ని సవరించాలి**


**కనీస వేతనం 19వేలు అమలు చేయాలి**

**మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి**

**సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు**



ఇబ్రహీంపట్నం: ఆగస్టు8 (వాయిస్ టుడే) ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజు సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సమ్మె సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాంట్ కేటాయించి పిఆర్సి లో అర్హులుగా గుర్తించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బంది బక్కాయి వేతనాల పేరుతో విడుదల చేసిన రూ.150,57,59,500/ల (150 కోట్ల 57 లక్షల 59 వేల ఐదు వందల) గ్రాంట్ ను కార్మికులకు చెల్లించే చర్యలు చేపట్టాలని కోరారు. 5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలి. కనీస వేతనం 19వేలు అమలు చేసి, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కనిపించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి. జీవో నెంబర్ 51ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా పర్మిట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామన్న హామీని అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు దేవదాస్, యాదయ్య, మల్లేష్, సిబ్బంది నరేష్, బాలరాజ్, చంద్రయ్య, పోశయ్య, రాములు, కిషన్, అశోక్, అనిత, నర్సమ్మ, లక్ష్మమ్మ, జంగమ్మ, రాణమ్మ, పార్వతమ్మ, కిష్టమ్మ, అందాలు తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళీఅమ్మ ,ఈదమ్మ ఆలయాలలో రజితపరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లోని మహంకాళీఅమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ మందుముల్ల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలను పురస్కరించుకొని గురువారం ఉదయాన్నే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

## పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రతో హరిహర వీరమల్లు చిత్రం నిర్మాణం

**సాయన్న చరిత్రను కనుమరుగు చేసే కుట్ర**

**ఆ సినిమా పేరును వెంటనే మార్చాలి**

**ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్**



బషీర్ బాగ్ : ఆగస్టు08 ( వాయిస్ టుడే ) ఏపీ డిప్యూటీ సీఎం , సినీ నటుడు నటుడు పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు చిత్రంలో చరిత్రను వక్రీకరించారని ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్ అన్నారు. బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రను , హరిహర వీరమల్లు పేరుతో చిత్రంలో చూపెడుతున్నారని విమర్శించారు . పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగ సాయన్న ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన మహనీయుడని... ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకే ఇలాంటి సినిమాలు తెరకెక్కిస్తున్నారని విమర్శించారు. ఆ చిత్ర దర్శక , నిర్మాతలు సినిమా పేరును పండుగ సాయన్న పేరుగా మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పెట్టి , ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు తో , పాలమూరు జిల్లాకు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ , ఆది బీసీ సంఘం అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర , ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యాక్షులు మన్నె బ్రహ్మ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గంజి ఉదయ్ ముదిరాజ్ , రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రమేష్ ముదిరాజ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నీలం సైదులు ముదిరాజ్ ముదిరాజ్ , హైద్రాబాదు విశ్వవిద్యాలయం నాయకులు పోకల రాజు ,చిక్కల మధు మరియు వివిధ బీసీ, కుల, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలి



నాంపల్లి : ఆగస్టు08 ( వాయిస్ టుడే ) రాష్ట్రంలో దళిత మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలని... దళిత బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసింది. పక్క ఇంటి లో దొంగతనం చేశారని... దళిత మహిళ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐపై చర్యల తీసుకోవాలని... సమాఖ్య నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత నెల 24వ తేదీన షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి మరో నలుగురు సిబ్బంది రఫి, మోహన్ లాల్, కరుణాకర్, అఖిల... విచారణ పేరుతో ఇంటి నుంచి లాక్కొని పోలీసు స్టేషన్ తీసుకువచ్చి... తీవ్రంగా దాడి చేసి విచక్షణారహితంగా చితకబాదారని దళిత బహుజన విద్యార్థి సమాఖ్య కో-ఆర్డినేటర్ ఇటికల గణేష్ తెలిపారు. అంతేకాకుండా అవమానకర రీతిలో చీర విప్పించి దొంగతనం ఒప్పుకోవాలని సునీత అనే దళిత మహిళను దారుణంగా కొట్టారని పేర్కొన్నారు. అలాగే విచారణ పేరుతో సునీత భర్త భీమయ్యను వారి కుమారుడు జగదీష్ కొట్టారని వెల్లడించారు. మానవ హక్కులు, నిబంధనలు ఉలంఘించి దాడి చేసిన... ఆ పోలీస్ అధికారి, సిబ్బందిపై కేసు నమోదు చేసి... సర్వీస్ నుండి తొలిగించాలని కోరారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని... సునీత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.



## పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో డివిజన్ ప్రజలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఫస్ట్ ఫేజ్ వద్ద పెద్ద నాలలో వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పరిశీలించారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో డివిజన్ ప్రజలకు మొక్కలు పంచడం మరియు ఫస్ట్ ఫేజ్ వద్ద పెద్ద నాలలో వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిసి ముకుంద రెడ్డి,ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి,వర్క్ ఇన్స్పెక్టర్ చారి,నాయకులు మధు ముదిరాజ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్,అంజయ్య, జైపాల్, పూస రమేష్, శివ, అర్జున్, అంజి, గడియారం రామకృష్ణ, దుర్గారెడ్డి, బాలయ్య గౌడ్, చారి, రమేష్, కుమార్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఒత్తిడిని అధిగమించే అత్యుత్తమ సాధనం ధ్యానం

**గీతం విద్యార్థులకు విపాసనా యోగా శిక్షకుల ఉద్బోధ**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: నిత్య జీవితంలో మనం ఎదుర్కొంటున్న ఒత్తిడిని అధిగమించడానికి ధ్యాన సాధన అత్యుత్తమ మార్గంగా విపాసనా యోగా శిక్షకులు డాక్టర్ జె.భాస్కర్, వి. మార్కండేయులు, పీటీ రెడ్డి అభివర్ణించారు. విద్యార్థులు, అధ్యాపకుల మానసిక, శారీరక శ్రేయస్సును పెంపొందించే లక్ష్యంతో 'ఒత్తిడి నిర్వహణ యొక్క ప్రభావవంతమైన మార్గం: ధ్యానం' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని, మార్గదర్శనం చేశారు. ఒత్తిడి నిర్వహణ చాలా అవసరంగా మారుతున్న ఈ యుగంలో, ఆధునిక జీవితంలోని సవాళ్లను అధిగమించడానికి ప్రభావవంతమైన పద్ధతుల అవసరాన్ని వారు ప్రస్తావించారు. ధ్యానం, ముఖ్యంగా విపాసనా పద్ధతి, మానసిక స్పష్టత, భావోద్వేగ స్థిరత్వం, మొత్తం శ్రేయస్సును సాధించడానికి శక్తివంతమైన సాధనంగా వారు అభివర్ణించారు.

ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ ప్రారంభిస్తూ, విద్యార్థులు, అధ్యాపకులకు గణనీయంగా ప్రయోజనం కలిగించే జ్ఞానాన్ని అందించడానికి వచ్చిన శిక్షకులకు కృతజ్ఞతలు. తెలియజేశారు. 'ధాన్యం కేవలం సాధన కాదుబీ మనల్ని మనం బాగా అర్థం చేసుకోవడానికి, సమతుల్య జీవితాన్ని గడపడానికి ఇది ఒక మార్గం' అని డాక్టర్ శివకుమార్ అన్నారు. విపాసనా ధ్యానం ప్రధాన సూత్రాలు, ఒత్తిడిని అధిగమించడంలో దాని ప్రభావం గురించి డాక్టర్ భాస్కర్ వివరించడమే గాక, ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. విద్యా, వృత్తిపరమైన ఒత్తిళ్లకు ధాన్యం ఒక ముఖ్యమైన విరుగుడుగా మార్కండేయులు, పీటీ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ గటాడి శ్రీకాంత్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.



## పాశ మైలారం పారిశ్రామికవాడలో సువెన్ ఫార్మా పరిశ్రమ కార్మికుల ధర్నా

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలో సువెన్ ఫార్మా కంపెనీలో కార్మికులకు ఉద్యోగ భద్రత మరియు కనీస వేతనం చెల్లించి మరియు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులకు పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని యూనియన్ అధ్యక్షులు రాముల నాయక్ తెలియజేశారు. సువెన్ ఫార్మా పరిశ్రమలో గత మూడు రోజుల నుండి నల్ల బ్యాడ్జీలతో ధర్నా చేపట్టారు కార్మికులు మద్దతు తెలిపిన యూనియన్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మరియు యూనియన్ సభ్యులు సువెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ పారిశ్రామిక యజమాన్యంతో మాట్లాడి సానుకూలంగా పనిచేస్తూ నిరాహార దీక్ష చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక కర్షక కాంగ్రెస్ యూనియన్ అధ్యక్షులు రాములు నాయక్ ,ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, ట్రెజరీ సత్యనారాయణరెడ్డి, అడ్వైజర్ ప్రవీణ్ రెడ్డి,వెంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, మరియు కార్మికులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు



ఇబ్రహీంపట్నం: ఆగస్టు8 (వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సోదరుడు కొడంగల్ నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఎనుముల తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ఉదయం తన నివాసంలో కలిసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి.

## వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు



రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఆగస్టు8 (వాయిస్ టుడే) గురువారం రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తోపాటు పేషెంట్లకు సంబంధించిన వార్డులను సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు పరిశీలించారు. తనిఖీలో భాగంగా ఏరియా ఆసుపత్రిలోని యాంటీనెటల్కేర్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫిజియోథెరఫీ వార్డు, ఆసుపత్రి ఆవరణలో ఉన్న సఖి కేంద్రం, పార్కింగ్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది విధుల నిర్వహణలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు ఏరియా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి.రాజు యాదవ్, టిఎస్ ఎమ్ ఐ డిసి అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి తుర్కపల్లి, బొమ్మలరామరం మండలాల్లోని చెరువులకు సాగునీటి విడుదల చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృశ్యం.**

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)





ఉప్పల్లో గురువారం రోజు మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## విద్యార్థులు నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి




సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు తమ నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు పొందవచ్చని పలువురు అధ్యాపకులు సూచించారు. సంబంధిత రంగంలో జ్ఞానంతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం అందిపుచ్చుకోవాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ (హెచ్సీడీసీ) ఆధ్వర్యంలో సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ (సీఎస్ఆర్డీ) భవనంలోని ఈ–క్లాస్ రూంలో విద్యార్థులకు 'ఎంప్లాయబిలిటీ స్కిల్స్'పై ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి హెచ్సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ వీరసోమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాల వలన ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.




## డ్రగ్స్ నియంత్రణ సదస్సులో విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు

### హాజరైన ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి

కంటోన్మెంట్, ఆగస్ట్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) డ్రగ్స్ రహిత సమాజం కోసం బోయిన్పల్లి లోని క్రైట్స్ జూనియర్ కళాశాలలో బోయిన్పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్స్ నివారణ మరియు సైబర్ నేరాల నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బేగంపేట్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గోపాలకృష్ణమూర్తి హాజరై కళాశాల విద్యార్థులకు సూచనలు అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు యువత డ్రగ్స్ మరియు సైబర్ నేరాలు మాదకద్రవ్యాల వినియోగంతో సంబంధం ఉన్న పరిమాణాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు బానిస కాకూడదని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## సిగ్నల్ వద్ద బస్సు ఆపలేదన్న కోపంతో బస్సు పై దాడి

### కండక్టర్ పై పాము విసిరిన మహిళ



సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): నల్లకుంట విద్యా నగర్ లో ఓ వింత ఘటన చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు ఆపలేదన్న కోపంతో బస్సు పై దాడి చేసి కండక్టర్ పై పాము విసిరిణ సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యానగర్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే 60 సంవత్సరాల వయసు గల మహిళ మద్యం మత్తులో సిగ్నల్ వద్ద అధిక ట్రాఫిక్ లో ఆర్టీసీ బస్సు ఆపే ప్రయత్నం చేసింది. దిల్సుఖ్నగర్ కు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అధిక ట్రాఫిక్ మరియు సిగ్నల్ పాయింట్ వద్ద ఇబ్బంది అవుతుందని, బస్సును ముందుకు తీసుకు వెళ్తున్న సమయంలో, మద్యం మత్తులో ఉన్న మహిళ బస్సును ఆపలేదన్న ఆగ్రహంతో వెనకనుండి చేతిలో ఉన్న బీరు బాటిల్ వసుపై దాడి చేసింది. దీంతో బస్సు వెనుక భాగంలోని అద్దం ధ్వంసం అయింది. ఈ సంఘటనకు విస్తు పోయిన ప్రయాణికులు అరవడంతో బస్సును నిలిపివేసి డ్రైవర్ వెంటనే కిందికి దిగిన మహిళా కండక్టర్ మద్యం మత్తులో ఉన్న మహిళలను పట్టుకున్నారు. ఈ సమయంలో మద్యం మత్తులో ఉన్న మహిళ, మహిళా కండక్టర్ పై తన సంచిలో ఉన్న పాము నీ విసిరి భయభ్రాంతులకు గురి చేసింది, భయంతో ఖంగుతిన్న ప్రయాణికులు అక్కడి నుండి పారిపోయారు. అప్రమత్తమైన డ్రైవర్, కండక్టర్ సిగ్నల్ వద్ద గల ట్రాఫిక్ పోలీసులు సహాయంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే నల్లకుంట పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకొని ఆర్టీసీ డ్రైవర్ పిర్యాదు మేరకు మహిళను అదుపులోకి తీసుకున్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ఐదేళ్ల బాలిక కిడ్నాప్

## 24 గంటల్లో బాలికను కాపాడిన రైల్వే పోలీసులు




సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో కిడ్నాప్ కు గురైన 5 ఏళ్ల బాలికను రైల్వే పోలీసులు 24 గంట్లో కేసును ఛేదించి బాలికను కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. రైల్వే పోలీసులు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు గురువారం సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్లో అర్బన్ డీఎస్పీ జావేద్ మీడియాకు వివరాలు వెల్లడించారు. జగద్గిరిగుట్ట కి చెందిన జావిద్, గౌసియా బేగం దంపతులకు ఇద్దరు కుమార్తెలు. గౌసీయా బేగం తన ఇద్దరు కూతుళ్లను తీసుకుని జనగామ లోని తమ అమ్మమ్మ ఇంటికి వెళ్లేందుకు ఈ నెల 6న సాయంత్రం 6.30గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్కు వచ్చింది. రాత్రి 8.20గంటల సమయంలో చిన్న కూతురు నైరా బేగం(05) ను స్టేషన్లోని టాయిలెట్స్ పక్కన పిల్లర్ గద్దెపై కూర్చోబెట్టి పిల్లలకు భోజనం తెచ్చేందుకు స్టేషన్ బయటకు వెళ్లింది. అదే సమయంలో గుర్తుతెలియని దుండగుడు బాలికకు మాయమాటలు చెప్పి అపహరించుకొని తీసుకెళ్లాడు. బయట నుంచి భోజనం తీసుకుని కొద్ది నిముషాల లోనే తిరిగి స్టేషన్ లోపలికి వచ్చి చూడగా తన కూతురు కనిపించలేదు. దీంతో కంగారు పడిన గౌసియా బేగం తన కూతురు ఆచూకీ కోసం ఆ రాత్రంతా వెదికింది. తెలిసిన వారు, బంధువులకు ఫోన్ద్వారా సంప్రదించినా కూతురు ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం రాత్రి ఒంటిగంట సమయంలో రైల్వే పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదుచేసుకున్న పోలీసులు స్టేషన్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అయితే ఓ వ్యక్తి బాలికను తీసుకుని స్టేషన్ నుంచి బయటకు వెళ్లి ఆటోలో ఎక్కి వెళ్లినట్లు గా సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో రైల్వే పోలీసులు నగరంలోని వివిధ పోలీసుస్టేషన్ల కు బాలిక కిడ్నాప్ విషయాన్ని చేరవేసి అప్రమత్తం చేశారు. ఇదే క్రమంలో ప్రత్యేక బృంధాలు గా ఏర్పడి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఒక వైపు గాలింపు చర్యలు కొనసాగుతుండగానే కిడ్నాపర్ మెహదీపట్నంలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని మెహదీపట్నం బస్టాండ్లో ఉన్న కిడ్నాపర్ను అదుపులోకితీసుకుని బాలికను కాపాడారు. కిడ్నాపర్ను సికింద్రాబాద్కు తీసుకువచ్చి విచారించగా కిడ్నాపర్ మణికొండలో నివాసముంటున్న ఎండీ పర్వేజ్(35) వెల్లడించాడని డీఎస్పీ జావెద్ తెలిపారు. బిహార్ బంకా జిల్లా రాయ్పూర్కు చెందిన ఎండీ పర్వేజ్ ఉపాధికోసం నగరానికి వచ్చి మణికొండలో నివాసముంటూ అదే ప్రాంతంలోని ఓ చికెన్సెంటర్లో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్థికసమస్యల నేపథ్యంలోనే బాలికను కిడ్నాప్ చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. ఆర్థిక సమస్యల కారణంగా మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, ఆ తర్వాత డబ్బులు డిమాండ్ చేసేందుకు ప్రయత్నించానని నిందితుడు పర్వేజ్ పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించాడు. నిందితున్ని అరెస్టు చేసీ రిమాండ్కు తరలించిన పోలీసులు బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు.

## క్లబ్బులు పబ్బులు స్టేటస్గా మారింది

### సాంస్కృతి సాంప్రదాయాల్లో మనమే గొప్ప

### డ్రగ్స్ అనే పేరు ఉండదు. విద్యార్థులను ఉద్దేశించి మంత్రి సీతక్క



సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎడ్యుకేషన్ మీద ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క అన్నారు. మనది గొప్ప సంస్కృతి సంప్రదాయాలని ఇక్కడి నుండి డ్రగ్స్ ను తరిమివేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా డ్రగ్స్ విపరీతంగా పెరిగిపోయిందని చివరకు పాఠశాలలకు చేరిందంటే మనం ఎక్కడున్నామో అర్థం చేసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో యువతకు క్లబ్బులు పబ్బులు స్టేటస్ గా రిచ్ గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో భూపతి వెంకటేశ్వర్లు, ఎన్ సోమయ్య అధ్యక్షతన వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక ఆటపాట పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతక్క హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేసి మాట్లాడారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని అటువంటి ప్రభుత్వ బడులను కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ప్రభుత్వం విద్య పటిష్టతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో లోపాలుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. టీచర్లు సైతం నిత్య విద్యార్థుల వాలే అధ్యయనం చేయవలసిన అవసరం ఉందన్నారు. నేను ప్రభుత్వ బడిలోనే చదువుకున్నాని నన్ను చూసి మా టీచర్లు సంతోషపడుతున్నారని, నేడు ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులు గ్రేట్ గా ఫీల్ కావాలి తప్ప బాధ పడద్దని సూచించారు. సమాజ నిర్మాణం బడి ద్వారానే సాధ్యమవుతుందని టీచర్లు జాగ్రత్తగా ఉండాలని ప్రతి అంశాన్ని విద్యార్థులు పరిశీలిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈవో రోహిణి, సుద్దాల అశోక్ తేజ, అక్కెల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ఆగష్టు 8(వాయిస్ టుడే) జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలిని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మర్యాద పూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని కోరారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సూన్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ కమిషనర్ ఆమ్రపాలి దృష్టికి తీసుకు వెళ్లనలు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న రోడ్ల పునరుద్ధరణకై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని, మట్టి రోడ్ల ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీమతి ఆమ్రపాలి సానుకూలంగా స్పందించి మౌలిక వసతుల కల్పనలో రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.



## డివిజన్లో బస్తీలు అద్వానం... నిర్వహణ అంతంత మాత్రమే

### బీజేపీ మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్పల్లి, ఆగష్టు 8(వాయిస్ టుడే) గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని జనతా నగర్,గూడ్స్ రోడ్డు ఏరియాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించిరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మూసాపేట్ బీజేపీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తను గూడ్స్ రోడ్డులోని నాళాలో ఉండేదని, పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ఇంకత వరకు చొరవ చూపకపోవడం విచారకరమని అన్నారు. పేరుకుపోయిన చెత్తను తాము నేడు సంబంధిత సిబ్బందితో తొలగించామన్నారు. దోమల బెడదతో అన్ని బస్తీలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దాని విషయమై జీహెచ్ఎంసి ఆఫీస్ ముందు కూడా ధర్నా చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసి గతంలో జోనల్ కమిషనర్, ఉప కమిషనర్ల ను కలసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. నివారణ చర్యలు కూడా త్వరలో ప్రారంభించబోతున్నారని తెలిపారు. అంతేకాకుండా స్వచ్ఛ ధనం ఉంటేనే అనేక రోగాల ముప్పు నుండి ప్రజలందరూ సురక్షితంగా ఉంటారని, అందుకే ప్రతి బస్తీలో ఎక్కడైతే పేరుకుపోయిన చెత్త ఉన్న ప్రదేశాలను గుర్తించి చెత్తని తొలగించామన్నారు. రెండు మూడు రోజులకు మించి నీటిని నిల్వ చేయకూడని, ఎప్పటి కప్పుడు మంచి నీరు నిల్వ ఉంచుకునే విధంగా ఇండ్లలో జాగ్రత్త పడాలన్నారు. నిల్వ చేసిన నీళ్లలోనే దోమలు వాటిని స్థావరాలుగా మార్చుకుని రోగాల నుండి దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక వీలైనంతవరకు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని, ఈ కాలుష్యం భారీ నుండి కొంతమేర ఉపశమనం లభించాలంటే స్వచ్ఛమైన గాలి పీల్చాలంటే కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలిపారు. మన ఇంటి ఆవరణంలో చుట్టు పక్కల వీలైనాన్ని మొక్కలు నాటి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ అనురాగ్, సుధాకర్, యు బి డి శ్రావణ్, ఎస్ ఎఫ్ ఎ నాగరాజు, ఆర్పీలు, జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు మరియు బీజేపీ నాయకులు డాకయ్య, మల్లేష్ గౌడ్, తూము శైలేష్ కుమార్ , ఐలయ్య, ప్రశాంత్, కృష్ణ, రాజేందర్, శ్రీనివాస్, కిషోర్ వెంకటేష్ యాదవ్ అబ్బాస్, యోగేష్, దేవయ్య, మహిళా మోర్చా నాయకులు జానకి, రాజేశ్వరి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్ఐలు



కూకట్పల్లి, ఆగష్టు 8(వాయిస్ టుడే) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐలుగా సంధ్య, రాంనారాయణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కాంతయ్య, సరళ ఎస్సైలు బదిలీపై వెళ్లగా బాచుపల్లి నుండి సంధ్య, పేట్ బషీరాబాద్ నుండి రాంనారాయణ్ బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు బాలానగర్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఏమైనా సమస్యలను ఉంటే నేరుగా వచ్చి ఎస్ఐలను కలవచ్చని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నవీన్ కుమార్ హెచ్చరించారు.

## స్పా సెంటర్ పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### నలుగురు యువతులు, ఒక విటుడు అరెస్టు

సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లోని రాయల్ స్పా సెంటర్పై టాస్కోర్స్ పోలీసులు గురువారం ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు యువతులు, ఒక విటుడు పట్టుబడ్డారు. యువతులను తార్నాకలోని హోంకు తరలించగా, విటుడిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు అప్పజెప్పారు. స్పా నిర్వాహకుడు మల్లేష్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా కేంద్రం ప్రభుత్వాసుపత్రిని మోదుగుంపల్లిలో ప్రభుత్వ భూమిలో చేపట్టాలి

## హెల్త్ చీఫ్ సెక్రటరీ క్రిస్టినాకు విన్నీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని భువనగిరి పట్టణ ముగ్ధంపల్లి రోడ్డు లో నిర్మాణం చేపట్టాలి హెల్త్ చీఫ్ సెక్రటరీ క్రిస్టినాను, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్ కుమార్ కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం రోజు భువనగిరి పట్టణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సందర్శనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హెల్త్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి క్రిస్టినాని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా ఆస్పత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అలాగే యాదాద్రి భువనగిరి జిల్లాకు నూతనంగా మంజూరైన మెడికల్ కళాశాల భవనాన్ని కూడా భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డులో ముగ్ధంపల్లి రోడ్డులో 719, 724, ప్రభుత్వ స్థలం 42 ఎకరాల నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా వివిధ జిల్లాలలో జిల్లా కేంద్ర ఆస్పత్రులు నిర్మాణం జరిగినవి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో కేంద్ర ఆస్పత్రికి 17 కోట్లు మంజూరు అయినప్పటికీ కూడా దాదాపుగా ఆరు సంవత్సరాలు గడుస్తున్న స్థల సేకరణ చేయకుండా కేంద్ర ఆస్పత్రిని నిర్మాణం జరగలేదన్నారు. ఉన్న ఏరియా ఆసుపత్రిలో జిల్లా కేంద్ర ఆస్పత్రిగా కొనసాగుతున్నప్పుడు రోగులకు ప్రజలకు వృద్ధులకు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కావున ఉన్నటువంటి ఏరియా ఆసుపత్రిని మెటర్నేట్రీ హాస్పిటల్ గా మార్చి నూతన జిల్లా కేంద్ర ఆస్పత్రిని ప్రభుత్వ స్థలంలో వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ రత్నపురం శ్యామ్ శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## పచ్చదనం పరిశుభ్రత కొరకు తమవంతుగా మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

### కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

కూకట్ పల్లి, ఆగష్టు 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని స్వచదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు గురువారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కెపిహెచ్బి రోడ్డు నెంబర్ వన్ లో జరుగుతున్న నాలా పరిశుభ్రత కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలాలోని వ్యర్థాలను మరియు పేరుకుపోయిన మట్టిని తొలగించారు. నాలా పరిసర ప్రాంతాలలో నివసించే ప్రతి ఒక్కరూ నాళాల్లో చెత్త వేయకుండా తమ వంతు బాధ్యత వహించాలని, నాలాలో చెత్త చెదారం వేయడం వల్ల వర్ష కాలంలో పలు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు టికె ప్రభాకర్, సీఓ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్, రాంకీ సంస్థ మేనేజర్ హరికృష్ణ, ఏంటోమోలజీ సూపర్వైజర్ మహేందర్ రెడ్డి, ఎస్ఎఫ్ఏ లు, ఆర్పిలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి జన్మదిన సందర్భంగా మూసాపేట్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎం డి చున్ను పాషా శాలువా తో సత్కారించి పూల బొకే తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శివ ప్రసాద్, చైతన్య పాల్గొన్నారు. - కూకట్‌పల్లి (వాయిస్ టుడే)

## కార్పొరేటర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

### 37 సార్లు రక్తదానం చేసిన సామాజికవేత్త



బండ్లగూడ జాగీర్ ,08 ఆగష్టు (వాయిస్ టుడే ): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ సాగర్ గౌడ్ జన్మదినం సందర్భంగా తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ వారి అద్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. రక్తదానం చేసేందుకు సాగర్ గౌడ్ అభిమానులు పెద్ద సంఖ్యల తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణ, సామాజిక వేత్త నరేందర్ బాబు పాల్గొని సాగర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు తప్పకుండా రక్తదానం చేయాలని ప్రజలను కోరారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడటానికి ఒక సులభమైన, శక్తివంతమైన మార్గం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాగర్ గౌడ్, నదీమ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## బౌద్ధనగర్ డివిజన్లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని బౌద్ధనగర్ డివిజన్లో లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని గొల్ల పుల్లయ్య బావి, అశోక్ నగర్ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి, పరిశుభ్రత, పచ్చదనంల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నూర్ మహమ్మదీయ మసీదు సమీపంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దానిని అందరూ గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలిజబెత్, ఏఎంసీ ఒమర్, శానిటేషన్ జవాన్ రాజు, సూపర్వైజర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వారి కుటుంబాలకు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో కొమ్ము సంజీవ్ గుండెపోటుతో మరణించడంతో అతడి మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం గుండ్లపల్లికి చెందిన సీనియర్ నాయకుడు ఆరే యాదగిరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు: 8 జడ్చర్ల:గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి ఘటన జడ్చర్ల పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.జడ్చర్ల మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన సింగీ దాసు చెన్నయ్య (40) పెయింటర్ గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన అవసర నిమిత్తం జడ్చర్ల పట్టణానికి వెళ్లి తన సొంత గ్రామమైన కిష్టారం గ్రామానికి గురువారం రోజు అందాద మధ్యాహ్నం 12 :30 నిమిషాలకు తిరిగి వస్తుండగా ఏఎస్ఆర్ గార్డెన్ ఎదురుగా ఎన్ హెచ్ హైవేపై ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వెళుతుతుండగా అతి వేగంతో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం చెన్నయ్యను ఢీకొనడంతో కుడికాలు కుడి చెయ్యి పూర్తిగా విరిగిపోయింది. అటు నుంచి వెళుతున్న వాహనదారులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా 108 లో హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేసునట్లు జడ్చర్ల ఎస్.ఐ తెలిపారు.

## కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లో ముమ్మరంగా జరుగుతున్న క్రీడల సాంస్కృతిక కార్యక్రమాలు




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 8) 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం భార్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత కార్యదర్శి దూదిపాల రవికుమార్ తెలిపారు. అందులో భాగంగా నేడు న్యాయవాదులు కాన్ఫరెన్స్ హాల్లో పాటల పోటీలు నిర్వహించారు. చాలామంది న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది పోటీలో పాల్గొని అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకత ఏమిటంటే, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వస%శీ%త్ తన మధుర స్వరంతో చక్కటి హిందీ గేయాన్ని ఆలపించి అందరిని ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, మొదటి అదనపు జ్యుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయిశ్రీ, మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పాటల పోటీలలో న్యాయ నిర్నేతలుగా జడ్జి భానుమతి న్యాయవాదులు గాజుల రామ్మూర్తి, సింగ్ ఉపేందర్ న్యాయశాఖ సిబ్బంది నుంచి మీనా కుమారిలు వ్యవహరించారు.



## యాదగిరిగుట్టలో ఘనంగా బీర్ల అయిలయ్య సతీమణి శ్రీమతి బీర్ల అనిత జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి శ్రీమతి బీర్ల అనిత కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలుతెలిపిన యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ సీనియర్ మహిళా లీడర్స్ శీలం కస్తూరి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు పారిజాత నరసింహ గౌడ్ మహిళా టౌన్ అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్ తదితరు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## సిఎం సహాయ నిధి చెక్ అందజేత

భద్రాచలం, ఆగస్టు 08 ( వాయిస్ టుడే) భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన గుండెపూడి శ్రీనివాసరావు కు వైద్య ఖర్చులు నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్ ను బి ఆర్ ఎస్ నాయకులు బాధితుడికి గురువారం అందజేశారు. భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన గుండెపూడి శ్రీనివాసరావు కు గతంలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హాస్పటల్లో చేరి చికిత్స చేయించుకున్నారు. అతనికి ఆర్థిక సహాయం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధు సిఎం కు సిఫార్సు చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 27 వేల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మొత్తం చెక్కును బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ లు శ్రీనివాసరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, చిట్టిమల్ల అనిల్, తూటిక ప్రకాష్ ఉన్నారు.

## రైతులను ఆదుకోండి: ఎంపీ వద్దిరాజు



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: రైతులను ఆపత్కాలం లో ఆదుకొని రైతు సంక్షేమ సంఘాలను బలపరచాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. గురువారం పార్లమెంట్ (రాజ్యసభ) లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ రైతు సహకార సంఘాల అభివృద్ధి, సంక్షేమాల మీద పలు సూచనలు చేశారు. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంఘాలను బలపరిచి రైతులను ఆదుకున్న తీరును, రైతు సంక్షేమాల గురించి వివరంగా వివరించారు. దేశానికి వెన్నుముక అయినా రైతులను వారి సంక్షేమ సంఘాలను ఆదుకోవాల్సిందిగా కోరుకుంటూ బడ్జెట్ లో నిధులు కేటాయించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తిచేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



ముదిగొండ మండలం ఆగస్ట్ 8 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు కమలాపురం మరియు అయ్యగారిపల్లి గ్రామాలకి చెందిన నాయిని లక్ష్మి 20వేల రూపాయలు, పొనగళ్ళ లక్ష్మి 43 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడం జరిగింది. ఈ చెక్కులను గురువారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయము దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు ఇవ్వటం జరిగింది.. ఈ కార్యక్రమంలో కమలాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి ఆదినారాయణరెడ్డి, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, అయ్యగారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్ట బాబు రామిరెడ్డి కమలాపురం మాజీ ఉప సర్పంచులు అవసాని వెంకటేశ్వర్లు, నూక బసవయ్య గ్రామ నాయకులు కొండపల్లి రాంబాబు, ముత్తిబోయిన నరసింహారావు, పొనగళ్ళ నాగిరెడ్డి, వత్సవాయి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

ఎల్బీనగర్ ఆగస్టు8 (వాయిస్ టుడే)సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతోమంది పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం క్రాంతి హిల్స్ కు చెందిన రామ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా వనస్థలిపురం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ యాదవ్ సహకారంతో మధు యాష్కి గౌడ్ ని సంప్రదించారు. స్పందించిన మధుయాష్కి గౌడ్.. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ద్వారా రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించారు. ఈ మేరకు రామ్ రెడ్డి కుటుంబ సభ్యులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమందికి వైద్య సేవల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందన్నారు.




## స్వచ్ఛదనం - పచ్చదనం" పనులను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి విపి గౌతమ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 8: ఈనెల 5వ తేదీ నుంచి జరుగుతున్న "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమమును పరిశీలించుటకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి వీపీ గౌతమ్ గురువారం భద్రాద్రి కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విద్యానగర్ గ్రామపంచాయతీలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ( వర్షపు నీటిని ఒడిసిపట్టే ఇంకుడు గుంత )ని పరిశీలించారు. ఆ యొక్క ఇంకుడు గుంతని ఏ విధంగా తయారు చేశారు , దానికి పట్టిన వరలెన్ని, నీరు ఎలా ఇంకుతుంది అనే విషయాలని క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రుద్ర%శీ%పూర్ గ్రామపంచాయతీలోని హైస్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి మెడిసినల్ ప్లాంట్స్, టాల్ ప్లాంట్స్, స్కూల్ గార్డెన్,కమ్యూనిటీ ప్లాంటేషన్ మొక్కల విశిష్టతను జిల్లా కలెక్టర్ ను గౌతమ్ అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులకు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి గౌతమ్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసి అభినందించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పశు సంతతి నియంత్రణ కేంద్రం (యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ) సందర్శించి అక్కడ తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 27వ వార్డులోని ప్రగతి మైదానంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన , జిల్లా పంచాయతీ అధికారి వి చంద్రమౌళి, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రమణ రావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ మరియు ఎంపీడీవో చుంచుపల్లి విడివి అశోక్ కుమార్ , మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సంజీవరెడ్డి, సత్యనారాయణ , నరేందర్ నాని, రమేష్ మొదలగువారు ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఏపిఎం రామకృష్ణ , ఈజీఎస్ ఈసి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మందమరి ఏరియా సింగరేణి జిఎంని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 8 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశాల మేరకు మందమరి ఏరియా సింగరేణి జిఎం ని కలిసి పట్టణంలోని పలు బస్తీలలో సింగరేణి కార్మికులకు విద్యుత్ నిలిపివేయడంపై చర్చించి, కార్మికులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా వెంటనే చేయాలని వారిని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జిఎం పలు కాలనీలలో సింగరేణి, గవర్నమెంట్ రెండు కనెక్షన్ లు పెట్టుకొని విద్యుత్ వాడుతున్న వారికి సింగరేణి విద్యుత్ కనెక్షన్ తొలగించి, అవసరమైన సింగరేణి కార్మికులకు త్వరలో విద్యుత్తు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్, దావా రమేష్ బాబు, ముచర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 8 2024 (వాయిస్ టుడే) : అత్తింటి వారి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన భీమిని మండలంలో చోటుచేసుకుంది. భారే వాడకు చెందిన రోజా(22) కన్నెపల్లి మండలానికి చెందిన రాజుతో రెండేళ్ల క్రితం వివాహం అయింది. అప్పటి నుంచి అత్తింటి వారు కట్నం కోసం వేధించగా రెండు నెలల క్రితం భీమినికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. కాగా గురువారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్

### ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తాం

### ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

### డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు అనిపించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం 4వ రోజు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం, పెద్దపెండ్యాల ఉన్నత పాఠశాల మరియు హనుమకొండ మండలం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా ప్రత్యేక అధికారి హరితతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాటి నుండి రక్షించేందుకు ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని.. ఆశా, అంగన్‌వాడీ, ఏఎన్ఎమ్‌లు ఈ ఫీవర్ సర్వేలో ఉంటారని తమ ఇంటికి వచ్చిన వారికి మీకున్న లక్షణాలు తెలపాలని కోరారు. వెంటనే ర్యాపిడ్ టెస్ట్ చేసి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నిర్ధారణ అయినట్లయితే దగ్గరలో ఉన్న పల్లె దవఖానా, పి.హెచ్.సి, సబ్ సెంటర్లలో వ్యాధి ఎలీసా నిర్ధారణ పరీక్షలు చేసి తగిన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. జ్వరం అనిపించిన వెంటనే ఆసుపత్రికి వెళ్లాలన్నారు. నిర్లక్ష్యం చేసినట్లయితే మలేరియా, డెంగి, చికెన్‌గున్యాకు దారితీస్తాయని ప్లేట్‌లెట్ కౌంట్‌లు పడిపోవడం జరుగుతుందని, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని.. నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హనుమకొండలోని యల్.బి. వెంకటరమణ కాలని సందర్శించి అక్కడ ఉన్ననీటి గుంటలో ఆయిల్ బాల్స్ వదిలారు. గడిచిన వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నందున ఖాళీ లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందడం జరుగుతుందని, ఇంటి పరిసరాల్లో వాడిన కూలర్లు, డ్రమ్ములు, పాత టైర్లు, ట్యూబుల్లో నీరు నిల్వ ఉండడం వల్ల లార్వ ఉత్పత్తి చెందడం జరుగుతుందన్నారు.

వారంలో ప్రతి శుక్రవారం రోజున "ఫ్రైడే-డ్రై డే" కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం చివరి రోజున శు క్రవారం డ్రైడే కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలను భాగస్వామం చేసి ప్రతి ఇంట్లో, ఇంటి పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పంచాయితీ అధికారులు మురుగు కాల్వలు, నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, గంబూజియా ఫిష్ వదలడం జరుగుతుందని.. దోమల నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ◌ం ◌ం ◌ం ◌ం గ్రామాల్లో ప్రజలు అంగన్ వాడీ కేంద్రాల మరమ్మత్తులు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు 17 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందని, ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటేందుకు పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగుతుందని, పంచాయితీల్లో రహదారుల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

### డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి..

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమ ప్రత్యేక అధికారి హరిత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున ఇందులో అందరూ పాల్గొనేలా ఉద్దేశంతో దీనిని చెప్పట్టడం జరిగిందని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య సమస్యని అందరి భాగస్వామ్యంతో నిర్మూలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కోతుల సమస్య కూడా ఎక్కువగా ఉందని, పది సంవత్సరాల నుంచి ఎక్కువగా ఉందని.. ఈ సమస్యకి పరిష్కార మార్గం చెట్లను పెంచడమేనని అన్నారు. ప్రతి ఖాళీస్థలంలో పండ్ల మొక్కలను నాటినట్లయితే ఆ కోతులు అక్కడికి వెళ్లి తమ నివాసాన్ని ఏర్పర్చుకుంటాయని అన్నారు. అవసరం అయ్యే మొక్కలు ఏవో మాకు తెలియజేస్తే మేము సమకూరుస్తామని తెలిపారు. రేపు జరగబోయే డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని.. మీరు మీ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్ర్యమంలో డి.ర్.డి.ఓ పి.డి నాగపద్మజా, జడ్.పి సి.ఈ.ఓ విద్యాలత, డి.డబ్లు.ఓ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గ ఆలయ రహదారికి తాత్కాలిక మరమ్మతులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 8 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారిలో ఆలయ కమిటీ సభ్యులు తాత్కాలిక రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయానికి ఎక్కువ భక్తుల తాకిడి ఉండడంతో దారి వర్షాకాలం కారణంగా బురదమయం అయింది. దీంతో భక్తులు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారని ఆలయ కమిటీ సభ్యులు స్పందించి తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు.

## నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు



సుల్తానాబాద్ , పెద్దపెల్లిజిల్లా ఆగస్టు8 (వాయిస్ టుడే) సారాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని సుల్తానాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, తెలిపారు. గురువారం వీణవంక మండలం నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామానికి టాటా ఏసీ టీఎస్ జీరో టు యు సి,పదహారు తొంభై తొమ్మిది గల వాహనంలో గంట సారయ్య, బండి అఖిల్,వంద కేజీల బెల్లం పదిహేను లీటర్ల నాటు సారాయి పది కేజీల పట్టిక తరలిస్తుండడంతో అదుపులోకి తీసుకొని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు. దాడుల్లో ఎస్సై కె ఎస్ ఎస్ ఎన్ రాజు, కానిస్టేబుళ్లు బీర్ బాల్, మహేందర్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల కొరకు బృందాలను సిద్ధం చేయాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామిటర్స్‌లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. శాఖల శకటాలు, స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వివిధ శాఖల పథకాలకు సంబంధించి యూనిట్ల గ్రౌండింగ్ పెద్ద ఎత్తున చేసేలా కార్యాచరణ చేయాలని, జాబితా త్వరగా సమర్పించాలని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు, అతిథులకు ముందస్తుగా ఆహ్వానాలు అందాలని.. ఆహ్వానపత్రికను రూపొందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, జడ్పీ సీ.ఈ.ఓ వేదలత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కె .నాగపద్మజ, జిల్లా ప్రణాళిక అధికారి బి.సత్యనారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.లలితాదేవి, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి బాలరాజు, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్‌నబీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

మక్తల్ అక్టోబర్08 వాయిస్ టుడే ప్రతినిధి: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముంపు గ్రామాలను గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు. ముందుగా భూత్పూర్ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన%శీ% నాణ్యతను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని వారు పర్యవేక్షించారు. అనంతరం భూత్పూర్ రిజర్వాయర్ ను, రిజర్వాయర్ నుంచి వస్తున్న నీళ్ల ఊటను కలెక్టర్ పరిశీలించారు. అయితే భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఈ గ్రామాన్ని పునరావాస కేంద్రంగా ప్రకటించకపోవడంతో ప్రస్తుతం గ్రామస్తులు ఉంటున్న ఊరిలోకి రిజర్వాయర్ నీళ్ళ ఊట ఊరుతోందని తద్వారా గ్రామస్థులు కొత్త నివాసాలను నిర్మించుకోలేక ,వారి జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ గత 20 సంవత్సరాలుగా సమస్య ఉందని, పాత ఫైల్ ను చూసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వైపు నుంచి, పొలిటికల్ వైపు నుంచి సహాయం తీసుకుంటామని ఆమె చెప్పారు. అనంతరం



జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామాలైన అనుగొండ, ఆంకెన్ పల్లి,గడ్డంపల్లి, దాధన్ పల్లి గ్రామాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పర్యటించిన జిల్లా కలెక్టర్ స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా అనుగొండ క్లస్టర్ లోని గడ్డంపల్లి రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. అయితే జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ (వెనక జలాలు) వలన గ్రామాల్లోకి మొసళ్ళు,పాములు, తేళ్ళు తదితర విషపూరితమైన జంతువుల వలన ప్రజల ప్రాణాలకు ఇబ్బంది అవుతుందని, జి.ఓ. నెం.1050 ద్వారా అనుగొండ, అంకెన్ పల్లి, దాధన్ పల్లి గ్రామాలకు పునరావాస కేంద్రాలుగా ప్రకటించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు సుమారుగా 15 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేయక,నూతన ఆర్ అండ్ ఆర్ సెంటర్ లు ఏర్పాటు చేయక పోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్థన పై స్పందించిన కలెక్టర్ పునరావస కేంద్రాల సమస్యల వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా అంతకుముందు జిల్లా కలెక్టర్ మక్తల్ చెరువు కట్టపై మున్సిపల్ దుకాణ సముదాయం నిర్మాణం కోసం ఎమ్మెల్యే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, ఎస్ డి సి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్ విజయవంతం చేయండి

**ఈనెల 11 నుండి 15 వరకు జరిగే కార్యక్రమాలన్నింటినీ సక్సెస్ చేయాలి.**

**ఇంటిపై జాతీయ జెండా ఎగురవేద్దాం.. దేశ ఐక్యతను చాటి చెబుదాం.**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**



కరీంనగర్ ఆగస్టు 08(వాయిస్ టుడే )భారత ప్రధాని మోదీ ఇటీవల జరిగిన మన్ కి బాత్ సందర్భంగా ప్రతి ఇంటిపై "హర్ ఘర్ తిరంగా" జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారని, అలాగే పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు తలపెట్టిన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం సన్నాక సమావేశం గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులను ఉద్దేశించి గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల 11 నుండి 14 వరకు తిరంగా యాత్ర చేపట్టాలన్నారు. 13 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం జరపాలని, అందులో భాగంగా సమ్మేళనాలు సదస్సులు నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలన్నారు . అలాగే ఆగస్టు 13 నుండి 15 వరకు అమరవీరుల స్మారక చిహ్నాలు విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించాలని ఆయన వివరించారు. ఆగస్టు 11 నుండి 15 వరకు జరిగే వివిధ కార్యక్రమాలలో పార్టీ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులైయే విధంగా చూడాలన్నారు . ముఖ్యంగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ మీద జాతీయ జెండాను ఎగురవేసి , సెల్ఫీ తీసుకొని హర్ గర్ తిరంగా. కామ్ లో అప్లోడ్ చేసి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని సూచించారు. దేశాన్ని ఒకటి చేసే ఈ అద్భుత కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై, దేశ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి సన్నాక సమావేశంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, బంగారి రాజేంద్రప్రసాద్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ , జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, జానపట్ల స్వామి, సత్యనారాయణ రెడ్డి, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి, అనిల్, సోమిరెడ్డి వేణు ప్రసాద్, రాజు, శ్రీనివాస్, గాయత్రి, కొండల్ రెడ్డి, సత్యం, పురమల్ల హరి, రఘు, శివకుమార్, రామకృష్ణ , కళ్యాణ్ పాల్గొన్నారు.



## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పట్టణ సి ఐ వరగంటి రవి

జమ్మికుంట ఆగస్టు 8 (వాయిస్ టుడే)బీ జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పట్టణ సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలతో పాటు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని, ట్రిబుల్ రైడ్ చేస్తే పెనాల్టీ తో పాటు కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారికి వాహనాలు ఇవ్వకూడదని సిఐ తెలిపారు. గురువారం నిర్వహించిన తనిఖీల్లో సుమారు 60 వాహనాల వరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వాహన యజమానులతో సిఐ మాట్లాడి నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు జరిమానా విధిస్తూ ట్రిబుల్ రైడ్ చేసిన వారిని సైతం కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించారు ఇంకొకసారి ఇలాంటివి పునరావృతం అయితే జరిమానా తో పాటు కేసు నమోదు చేసి జైలుకు పంపించాల్సి ఉంటుందని సిఐ వాహన యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, ఎస్సై టి వివేక్ తో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హరితహారం కార్యక్రమం

హుజురాబాద్ ఆగస్టు 8 (వాయిస్ టుడే): హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హరిత హర కార్యక్రమంలో చెట్లు నాటడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మనం చెట్ల ద్వారా ఆక్సిజన్ అందడం మరియు చెట్ల కింద కూర్చుని సేద తీర్చుకోవడం చెట్ల ద్వారా ప్రజలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తింటిముందు చెట్లను పెట్టడం యావత్ ప్రజలు అందరూ వినియోగించాలని ఈ కార్యక్రమంలో డాక్టర్, కృష్ణ ప్రసాద్, డి సి హెచ్ ఎస్, కరీంనగర్ జిల్లా డాక్టర్, రాజేందర్ రెడ్డి, మెడికల్ సూపర్డెంట్ హుజరాబాద్, సుధాకర్ రావు, ఆర్ ఎం ఓ మరియు నజముల్లా ఖాన్, (అడ్మిట్ స్టేట్ యు ఆఫీసర్ ), ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## రహదారికి మరమ్మతులు చేపట్టిన మాజీ సర్పంచ్ బక్కశెట్టి నర్సయ్య



కరీంనగర్ ఆగస్టు 08(వాయిస్ టుడే )రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామ పరిధిలోని పెంచాలపల్లి - కరుపాకలపల్లి ప్రధాన రహదారి వరదనీటితో బురదమయంగా మారింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులు గమనించిన తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ బక్కశెట్టి నర్సయ్య.. రహదారికి మరమ్మతులు చేపట్టారు. పది టిప్పర్ల మొరం పోయించి రహదారిని బాగు చేయించారు. ప్రజల ఇబ్బందులు పరిష్కరించిన నర్సన్నకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రామ పంచాయతీకి ఫాగింగ్ మిషన్ వితరణ చేసిన మార్క అనూష రాజు కూమార్ గౌడ్

**శాలువా కప్పి సత్కరించిన గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు**

చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దోమల నివారణ కొరకు గ్రామంలో ఫాగింగ్ చేయుటకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మార్క అనూష రాజ్ కుమార్ గౌడ్ తన సొంత ఖర్చులతో దాదాపు 25వేల రూపాయల విలువ కలిగిన ఫాగింగ్ మిషన్ ను గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు. ఫాగింగ్ మిషన్ గ్రామపంచాయతీకి విరాళంగా ఇచ్చినందుకు మార్క రాజ్ కుమారును స్పెషల్ ఆఫీసర్ గ్రామ కార్యదర్శి గ్రామ స్థాయి అధికారులు, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలందరూ శాలువాతో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ఎల్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, గ్రామ కారోబార్ బింగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతను పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి: అడిషనల్ ఎస్పీ చంద్రయ్య

**పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన అడిషనల్ ఎస్పీ**




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 8: స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిశరాలు శుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటాలని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోనీ పరిసరాలు, రికార్డులు పరిశీలించి శుభ్రంగా ఉన్నాయా లేవా అని ప్రత్యక్షంగా ధూళిని దులిపి చూశారు. అనంతరం స్టేషన్ లో స్వచ్ఛధనంలో భాగంగా స్టేషన్ ఆవరణలోని రోడ్లను ఊడిసారు. ఆటో డ్రైవర్లు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పుడే కార్యక్రమం విజయవంతం అయితాదని అన్నారు అలాగే ప్రతి ఒక్కరు మొక్కలు



నాటి వాటిని సంరక్షించాలని దీంతో భవిష్యత్తులో ఆక్సిజన్ కు కొదువ లేకుండా ఉంటుందని అన్నారు. కేవలం ప్రభుత్వం చేపట్టినప్పుడే కాకుండా ప్రతిరోజు మొక్కల సంరక్షణలో పాలుపంచుకోవాలని అలాగే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య బారిన పడకుండా ఉంటారని అన్నారు ఆయన వెంట వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, ఏఎస్ఐ మోతిలాల్ , సిబ్బంది ఉన్నారు.



## యువత సోషల్ మీడియాకి, మత్తు పదార్థాలకు బానిస కావవద్దు

**మారుతున్న సాంకేతికతతో యువత టెక్నాలజీ వైపు అడుగులు వేస్తూ తెలిసి తెలియక మోసపోతున్నారు**

**చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్**

కరీంనగర్ ఆగస్టు 08(వాయిస్ టుడే )కరీంనగర్ బైపాస్ రోడ్ లో గల మహాత్మా జ్యోతి రావు పూలె గర్ల్స్ హాస్టల్ మరియు కోతిరాంపూర్ సవరణ్ ప్రభుత్వ స్కూల్ లో అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ మరియు మహిళా సంక్షేమ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమాలలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా ద్వారా విద్యార్థులు,యువత ఏ విధమైనా ఇబ్బందులు ఎదురుకుంటాన్నారో అవగాహన కలిపించారు, వాట్సాప్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్, యూట్యూబ్, రీల్స్ కి ఎక్కువగా అలవాటు పడి సమయం అంత వృధా చేసుకుంటున్నారు అని అన్నారు, ప్రస్తుతం ఉన్న సాంకేతికతలో అనేక మార్పులు వస్తున్నాయి, అవి అన్ని కూడా యువత కు సరైన అవగాహన లేక మోసపోతున్నారు అని అన్నారు, 16 నుండి 21 సంవత్సరాల యువత ఎక్కువగా వివిధ అంశాల గురించి ఇంటర్నెట్ లో వెతుకుతారు అలాంటి సందర్భంలో వివిధ జాబ్, డిస్కౌంట్ కు సంబందించిన వాటికి డ్రగ్స్ కి ఆకర్షతులు అయి చెడు మార్గంలో వెళ్తున్నారు అని అన్నారు, ఆలా కాకుండా మంచి పుస్తకాలు చదువుతు, స్కిల్స్ డెవలప్ చేసుకొని మంచి మార్గంలో వెళ్ళాలి అని అన్నారు. సినిమాలు, స్నేహితుల ప్రభావం తో మత్తు పదార్థాలకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ రూరల్ సీఐ లక్ష్మయ్య,అర్బన్ ఎస్ ఐ రాబర్ట్, ప్రిన్సిపాల్ సతీష్, ఔట్రీచ్ వర్కర్ రమేష్, ఎక్సైజ్ శాఖ సిబ్బంద కళాశాల, స్కూల్ టీచర్స్, విద్యార్థులు యువత తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన ఇన్స్పెక్టర్ రాజేష్ కుటుంబానికి తోటి బ్యాచ్ ఇన్స్పెక్టర్లు 16 లక్షల 80 వేల రూపాయల ఆర్థిక చేయూత



కరీంనగర్ ఆగస్టు 08(వాయిస్ టుడే )వరంగల్ ఆటోనగర్ కు చెందిన సైరి రాజేష్ (42) 2007 వ సంవత్సరంలో పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ చేరారు. ఇన్స్పెక్టర్ పదోన్నతి కూడా పొందారు. అనారోగ్య కారణంగా గత ఫిబ్రవరి నెలలో మరణించారు.మృతుడికి భార్య రాధ ఒక కూతురు హాసిని 11, కొడుకు కార్తికేయ 8 వున్నారు. మరణించిన తన స్నేహితుడి కుటుంబానికి తోటి బ్యాచ్ ఇన్స్పెక్టర్లు అందరూ కలిసి తమవంతుగా మొత్తం 16 లక్షల 80 వేల రూపాయల చేకూర్చి గురువారంనాడు ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , రమేష్, శ్రీనివాస్ , ఎల్ ఎం డి ఇన్స్పెక్టర్ స్వామిలు, మృతుడి భార్య మరియు పిల్లలకు అందించారు.

## ఇంటికో ఇన్నోవేటర్ తయారు కావాలి

**ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ**

కరీంనగర్ ఆగస్టు 08(వాయిస్ టుడే )నూతన ఆలోచనలు, నూతన పరికరాలు యంత్రాలు మరియు నూతన పద్ధతుల ద్వారా తమ చుట్టూ ఉన్న సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి ప్రతి విద్యార్థి ఇన్నోవేటర్ మారాలని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. కళాశాలలో జిల్లా స్థాయి ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకొని ఇంటికో ఇన్నోవేటర్ మారి తమ చుట్టూ ఉన్న సమస్యలకు ఒక పరిష్కారం మార్గాన్ని కనిపెట్టడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఇన్నోవేషన్ సెల్ కోఆర్డినేటర్ మణిదీప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇన్నోవేషన్ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు ఆవిష్కరించిన ఆవిష్కరణలను విద్యార్థులకు చూపి వారిలో ఉత్తేజాన్ని పెంచడం ద్వారా విద్యార్థులు ఒక ఇన్వేటివ్ ఆలోచనతో, ఒక ఆవిష్కరణతో ఒక నూతన పద్ధతిని ఆవిష్కరించడం ద్వారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటికో ఇన్నోవేషన్ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను కళాశాల వైస్ ప్రిన్సిపల్ నితిన్ మరియు అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి నితిన్ అధ్యాపకులు టి రాజయ్య వంగల శ్రీనివాస్ పడాల తిరుపతి ఎం మల్లారెడ్డి సుధాకర్ రాజేందర్ రామకృష్ణ అరవింద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 9 ఆగస్టు 2024



## ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా తాళ్ల నరేష్ నియామకం

చిగురుమామిడి (వాయిస్ టుడే): ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేష్‌ను నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ తెలిపారు. గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల నరేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరామ్ పోరాటాన్ని కొనసాగించే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొంబై శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. నా పైన నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు విశారదాన్ మహారాజ్, రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.



## నానో ఎరువుల వాడకం వల్ల లాభాల పై రైతులకు అవగాహన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 8: బోయినపల్లి మండలం విలసాగర్ రైతు వేదికలో గురువారం రైతులకు నానో ఎరువుల వాడకం పై జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ రైతులకు అవగాహన కల్పించారు. ఇఫ్కో వారి నానో యూరియా డిఏపి ఎరువులను వాడుకోవాలని వీటి వాడకం వలన భూములలో సాంద్రత పెరిగి మంచి దిగుబడి వస్తాయని తెలిపారు . రాబోయే కాలంలో యూరియా డిఏపి ఎరువులు తగ్గుతాయని తెలిపారు నానో యూరియా డి ఏ పి వాడడం వల్ల కలిగే లాభాలను వివరించారు .అనంతరం ఇఫ్కో వారి వ్యవసాయ డ్రోన్ ను ప్రారంభించారు .ఈ కార్యక్రమం లో నాబార్డ్ డి డి ఏం దిలీప్ చంద్ర,బాలాజీ, వ్యవసాయ అధికారి ప్రణీత,కోమటి రెడ్డి రాజీ రెడ్డి, రిటైర్డ్ జెడిఎ జనార్దన్ రావు,జీవన దాత చైర్మన్ మాధడి వేణుగోపాల్ రావు, డైరెక్టర్లు ,రైతులు ఉన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 8: బోయినపల్లి మండలం స్తంభంపల్లి పాఠశాలలో పనిచేసే ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం స్తంభంపల్లి పాఠశాలలో హిందీ పండిట్ లింగంపల్లి శ్రీనివాస్,తెలుగు ఉపాధ్యాయురాలు వనజాదేవి మరియు శ్రీధర్ జెడ్ పి హెచ్ ఎస్ స్తంభంపల్లి ప్రధానోపాధ్యాయుడు అల్తాఫ్ అహ్మద్ అధ్యక్షతన ఘనంగా సన్మానం అలాగే వేరే చోట నుండి స్తంభంపల్లికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు కూడా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్లు నరోత్తం రెడ్డి శ్రీనివాసరెడ్డి,దేవేందర్,దేవేందర్ రెడ్డిరమణ, సత్యప్రకాష్, అశోక్ పాల్గొన్నారు.



## కేరళ వరద బాధితుల సహాయార్థమై బోయిన్పల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 8: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో కేరళ వరద బాధితుల సహాయర్థం సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు.గత వారం రోజుల క్రితం వరదల బీభత్సం వల్ల కేరళ రాష్ట్రంలో పెద్ద ఎత్తున దాదాపు 400 మంది పైగా దుర్మరణం పాలైనారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గురజాల శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర సిపిఎం పార్టీ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వరద బాధితులను ఆదుకోవడానికి యావత్ ప్రజానీకం వారికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉన్న సందర్భంలో రాజకీయాలకి అతీతంగా మన వంతు తోడ్పాటు అందించాలన్న ఒక సదుద్దేశంతో ఈ విరాళాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి సందర్భంగా మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ భారతీయ పౌరుడిగా కేరళ రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది కాబట్టి, ఆ దిశగా పౌర సమాజం మీకు తోచిన కాడికి మీ వంతు విరాళం అందించాలని మండల సిపిఎం పార్టీ పక్షాన పిలుపునివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిఐటియు కన్వీనర్, గురజాల శ్రీధర్, మరియు బోయిన్పల్లి హమాలి సంఘం కార్మికులు పొత్తూరి నరసయ్య, దాసరి జగన్, దాసరి అంజయ్య, చంద్రగిరి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖిలాలో నిరాదరణకు గురైన దేవాలయాల పునరుద్ధరణకు చర్యలు

**రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య**

**దేవాలయాల పునరుద్ధరణకు నిపుణులతో కమిటీ**

**శంభుని గుడిలో కళ్యాణ మండపం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి.**



వరంగల్ ఆగష్టు 08 (వాయిస్ టుడే) ఖిలా వరంగల్ లోని శతాబ్దాల చరిత్రగల నిరాదరణకు గురైన ఆధ్యాత్మికతకు సాక్షులుగా నిలిచే దేవాలయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య అన్నారు.

గురువారం ఆమె రాష్ట్ర దేవదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులతో కలసి వరంగల్ కోటలోని మండలమ్మ గుడి, నేల శంభుని గుడి, త్రికుటాలయాలను పరిశీలించారు. శంభుని గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పరిసరాలను పరిశీలించారు. దేవాలయంలో కళ్యాణ మండపం ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలన్నారు.

అనంతరం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్లో కమిషనర్ హనుమంతరావు, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య వరంగల్ కోట లోని శిథిలావస్థలో ఉన్న గుళ్లను పునరుద్ధరణ చేయుటకు సాధ్యసాధ్యులపై కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ, సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యుల వరంగల్ కోటలోని కాకతీయుల కాలం నాటి గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మేరకు ఖిలా వరంగల్ కోటలోని దేవాలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. కేంద్ర పురావస్తు శాఖకు సంబంధించిన 14 గుళ్ళు, ఒక రాష్ట్ర పురావస్తు శాఖ కు సంబంధించిన దేవాలయం ఉందని అధికారులు తెలిపారు. వరంగల్ కోటలో ఉన్నగుళ్ల ఆనవాళ్లు, ఆధారాలు సేకరించుటకు గాను పురావస్తు, దక్షిణ తెలంగాణకు సంబంధించిన ప్రముఖ చరిత్రకారులు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి దేవాలయాల పునరుద్ధరణ అభివృద్ధి పనులు, ఆయా దేవాలయాలలో నిబంధన మేరకు దేవతమూర్తులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏ ఎస్ ఐ. డిఈ చంద్రకాంత్, ఏ ఈ కృష్ణ చైతన్య, జే సి ఏ మల్లేశం, రాష్ట్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, ఇంటెక్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జి. పి. కార్మికులు ఒక రోజు సమ్మె
### హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్

దంతాలపల్లి ఆగస్టు08 (వాయిస్ టుడే) :- దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు మండల సిఐటియు కనుగొన్న సంఘం మండల నాయకుల ఆధ్వర్యంలో మండల గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్మికులు ఒక్క రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కారోబార్ల ను బిల్ కలెక్టర్లుగా నియమించాలని లేదా సహాయ కార్యదర్శి నియామకాలను ఏర్పాటు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పి ఆర్ సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకోవాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ప్రమాద బీమాను అత్యవసరంగా కల్పించి,ఈ మా హామీలన్నీ నెరవేర్చాలని గ్రామపంచాయతీ కార్మికులు ఒకరోజు సమ్మె నిర్వహనలో డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షులు కందగట్ల యాకయ్యా ఉపాధ్యక్షులు పి.సోమలింగం ప్రధానకార్యదర్శి కారెం సురేష్ సహాయక కార్యదర్శి ఎస్. సైదులు, నాగమ్మ, ఎం.వెంకటనర్సు, మాధవరావు, భద్రు,శ్రీను, ఉప్పలయ్యా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి 15 మేకలు మృతి



అశ్వాపురం/ వాయిస్ టుడే న్యూస్ ఆగస్టు 8: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని అశ్వాపురం రైల్వేస్టేషన్ సమీపంలోనీ కొమ్ముగూడెం రైల్వే గేట్ వద్ద బుధవారం సాయంత్రం రైలు కింద పడి 15 మేకలు మృతి చెందాయి, మండలంలోని తురుమల గూడెం తండా గ్రామానికి చెందిన ధరావత్ సుక్య 11, బానోత్ తులసియా 8, బానోత్ అటియా 5, ధరావత్ వీరన్న 1, బానోత్ అర్జున్ 2 అనే వ్యక్తులకు చెందిన మేకలను, రైల్వేస్టేషన్ సమీపంలో మేపుకొని సాయంత్రం పూట ఇంటికి వస్తుండగా వర్షం రావడంతో అవి పరుగులు తీస్తూ రైలుగేటు దాటుతుండగా ప్రమాదవశాత్తు అప్పుడే వస్తున్న రైలు కింద పడి 15 మేకలు మృతి మిగిలిన మేకలకు తీవ్ర గాయాలైనట్లు బాధితులు తెలిపారు. మేకలు మృతితో తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకుని తగిన ఆర్థిక సాయం అందించాలని వారు కోరుతున్నారు.

## రౌడీ షీట్స్,సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలి



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 8) కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సస్పెక్ట్ రౌడీషీటర్స్ కు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్లో డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించే లక్ష్యంతో,ప్రజా శాంతికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ రౌడీషీటర్స్ కు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్స్,సస్పెక్ట్ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు ప్రవర్తిస్తూ,ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.ప్రవర్తన మార్చుకోకుండా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడీయాక్టులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.నియమ నిబంధనలను పాటిస్తూ సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిపై ఉన్నతాధికారుల షీట్స్ ను తొలగించే విధంగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 8 )సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువును ఈ నెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటన ఇందులో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 6వ తేదీ వరకు గడువు విధించడం జరిగింది. అయితే గడువు పొడగించాల్సిందిగా అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12 వ తేదీకు పెంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సింగరేణి వెబ్సైట్ ఎస్ సి సి ఎల్ మైన్స్, కం ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలి

**షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవాలని పంట నష్టపరిహారం అందించాలని, ఇల్లు కోల్పోయిన వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కొత్తగూడెం క్లబ్ లో గురువారం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి, మొక్కజొన్న, మిర్చి, వరి పంట వేసిన రైతులు నష్టపోయారని ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గోదావరి చుట్టుపక్కల ప్రాంతాలు వరదలతో మునిగిపోయాయని వరదలు కారణంగా ఆ ప్రాంత ప్రజలు సర్వస్వం కోల్పోయారని వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వర్షాలు తగ్గే వరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇల్లు కోల్పోయిన ప్రజలకు మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు. నిభందనల పేరుతో కొద్దిమంది రైతులకు రుణమాఫీ చేయడం లేదని షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ సౌకర్యం కల్పించాలని కోరారు. గోదావరి వరదల నుండి భద్రాచలం ప్రజలను రక్షించడానికి శాశ్వత పరిష్కారంగా కరకట్ట నిర్మాణం చేపట్టాలని, భద్రాచలం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు బ్లాకుల వేలంకు నిరసనగా అఖిలపక్ష రాజకీయ పార్టీలు కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మిత్రపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలని జరుగుతున్న ఉద్యమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని ఆ పోరాటాన్ని ప్రభుత్వమే ముందుండి నడిపించాలని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మొదట డిజైన్ పద్ధతిలోనే సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాంతాల మధ్య జల వివాదం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఒలంపిక్స్ లో భారత్ తరుపున రెజ్లర్ విభాగంలో సెమీ ఫైనల్ కీ వచ్చి ఫైనల్ కీ వెళ్లే దశలో వంద గ్రాముల బరువు ఎక్కువ ఉందనే కారణంతో తొలగించడం దుర్మార్గం అన్నారు. కమీషన్ వేసి విచారణ జరిపించి వినీష్ ఫోగాట్ కి న్యాయం చేయాలని అన్నారు. భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన వినేష్ పొగాట్ అభినందనలు తెలిపారు.

# ఈ నెల 18న ఖమ్మంలో జరుగు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జయప్రదం చేయండి



### బానిసత్వం పోవాలి బీసీల రాజ్యం రావాలి – బహుజన పొలిటికల్ సెంట్రల్ రాష్ట్ర నాయకులు – పొడకంటి రాంబాబు

ముదిగొండ మండలం ఆగస్ట్ 8 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం, భానాపురం, వల్లభి గ్రామాలలో గౌడ జనహక్కుల పోరాట సమితి(మోకు దెబ్బ)మోకుదెబ్బ జిల్లా కార్యదర్శి మరికంటి వెంకట్ గౌడ్,మోకుదెబ్బ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చాల అన్వేష్ గౌడ్, ఖమ్మం జిల్లా సోషల్ మీడియా అద్యక్షులు గడ్డం వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా అధ్యక్షులు మరియు బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు మాట్లాడుతూ ఎంఎస్ కన్వెన్షన్ హాల్, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర,ఇల్లందు రోడ్ సాగర్ కాలువ పక్కన ఖానాపురం హవేలీ ఖమ్మం నందు ఈ నెల 18న ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు బీసీ బిడ్డలు అందరూ హాజరు కావాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కర పత్రాలను ఆవిష్కరించారు.. అలాగే ఆధిపత్య కులాలు సామాన్యులపై తమ అణిచివేత ఎల్లకాలం సాగాలనుకుంటాయి. దోపిడి, అనిచివేతల నుండే తిరుగుబాటు లేస్తుంది. పోరు పతాకం రెపరెపలాడుతూ సరికొత్త ఉషోదయాన్ని స్వాగతిస్తుంది. క్షత్రియు డే కత్తి పట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడు. జన సామాన్య వర్గాల బలగంతో రాజరికాన్ని సవాలు చేసింది. రాజ్యాధికారాన్ని చేపట్టి ప్రజలకు ఆ ఫలాలు అందించాడు. అతడే సహస్రవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మూడున్నర శతాబ్దాల క్రితమే ఈ పేరు ఓ సంచలనం రాజ్యాధికారం గురించి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజుల్లో ఏకంగా రాజ్యాన్నేలిన ఓ బహుజన వీరుడు. బహుజన కులాల ఐక్యమత్యంతో ఉద్యమిస్తే శ్రామిక కులాలకు రాజ్యాధికారం సాధ్యమని 17వ శతాబ్దంలోనే పోరు విత్తనాలు చల్లిన బహుజన సింగం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఇంతటి వీరున్ని నేడు బహుజన కులాలు స్మరించుకోవటం. అంటే బహుజన కులాలను ఐక్యం చేసి అంబేద్కర్ మహానీయుడు ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో 10 శాతం లేని ఒకటి రెండు ఆదిపత్య కులాల మధ్య జరిగే రాజ్యాధికార మార్పిడిని కూల్చి 90 శాతం గా ఉన్న శ్రామిక కులాల రాజ్యం సాధించడమే సర్వాయి పాపన్న గౌడ్ కు ఇచ్చే నివాళి, అని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ భావిస్తూ.. ఆగస్టు 18 ఆ వీరుడు జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక కులాలను స్ఫూర్తినిచ్చే విధంగా ఆ వీరుడి పోరాట తత్వాన్ని ప్రజలకు అందిస్తూ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా నేటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణను నిర్వహించి బీసీల వాటాను తేలుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చింది. కానీ పత్రికా ప్రకటనలు మాత్రమే పరిమితమై పబ్బం గడుపుతుంది, సామాన్యుడికి 50 గజాల ఇళ్ల స్థలం ఇచ్చే ఆలోచన చేయకపోవడం, ధరణి సమస్యను పరిష్కరించకపోవడం, గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేను బయట పెట్టకపోవడం, ఏ కులం చేతిలో ఎంత భూమి ఉన్నదో తేల్చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనం కనపడుతుంది. కనుక బహుజన కులాలు ఐక్యమై రాజ్యాంగబద్ధంగా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు ఆగస్టు 18 న జరుగు ఈ సదస్సును ఖమ్మం ప్రాంతంలోని దళిత, బహుజన, మైనార్టీ మరియు అభ్యుదయ, ప్రజాతంత్ర వాదులు హాజరైఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సువర్నాపురం న్యూ లక్ష్మీపురం అద్యక్షులు గడ్డం కుమారస్వామి గౌడ్, తుడుపునూరి నాథం గౌడ్,శేషం రామారావు గౌడ్, గడ్డం యాదగిరి గౌడ్, అల్లాడి వెంకన్న గౌడ్, రేషన్ డీలర్ గడ్డం మల్లిఖార్జున్ గౌడ్,బెల్లంకొండ లింగయ్య గౌడ్,వత్సవాయి లక్ష్మణ్ గౌడ్,మరికంటి రవి,వత్సవాయి నాగేశ్వరరావు గౌడ్, మరికంటి సాయి గౌడ్, ఎంపీటీసీ బిచ్చాల భిక్షం గౌడ్,గౌడ సంఘం సర్పంచ్ కొండ వెంకన్న గౌడ్, పర్సగాని నాగేశ్వరరావు గౌడ్, వట్టికూటి సైదులు గౌడ్,బెల్లంకొండ పెద్ద భాస్కర్ గౌడ్,బెల్లంకొండ రామకృష్ణ,కొండ రాంబాబు,కొండ వీరస్వామి తదితరులు ఉన్నారు.




## అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం

### హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 9 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పందిళ్ళ గ్రామంలో బొమ్మ గాని ఎల్లయ్య గౌడ్ తన కిరాణా షాప్ లో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుతున్నాడని నమ్మదగిన సమాచారంపై మంగళవారంరాత్రి 9:30 గంటలకు సమయంలో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు హుస్నాబాద్ పోలీసులు వెళ్లి కిరాణా షాప్ లో తనిఖీలునిర్వహించగా బీర్లు విస్కీ బాటిల్ లిక్కర్ బాటిల్లు ఆదాంజ 18 లీటర్ల మద్యాన్నిస్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు ఈ సంఘటనపై హుస్నాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిరా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎఫ్ రైస్ అక్రమ రవాణా చేసిన నిలువ ఉంచిన బెల్ట్ షాపులు నడిపిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు గ్రామాల్లో పట్టణాల్లో ఇసుక అక్రమ రవాణా చేసిన పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన బెల్ షాపు నడిపిన గ్యాంబ్లింగ్ పేకాట ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరేదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా చేసినట్టు నిర్వహిస్తున్నట్టు తెలిస్తే సిద్దిపేట ట్రాన్స్ఫర్స్ పోలీసులు అధికారుల ఫోన్ నెంబర్లు 8712667445.8712667446.8712667447 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు సమాచారం అందించిన వారి పేరు గోప్యంగాఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు ఈ ప్రకటన కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయడం జరిగింది

## సైబర్ ఆవేర్నెస్, మత్తు పదార్థాలపై సిఐ అవగాహన



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: సైబర్ ఆవేర్నెస్ ప్రోగ్రాం, మత్తు పదార్థాలపై గురువారం మడికొండ సి.ఐ ప్రతాప్ ఆధ్వర్యంలో మడికొండ లోని సాఫ్టవేర్ కంపెనీలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మడికొండలోని హెక్సాడ్ సొల్యూషన్, లోటస్ వేవ్ సాఫ్టవేర్ సొల్యూషన్స్ ఐటీ కంపెనీల యందు పనిచేస్తున్నటువంటి సాఫ్టవేర్ ఉద్యోగులతో సి.ఐ ప్రతాప్ ముఖాముఖిగా మాట్లాడుతూ 100 డయల్ కాల్ యొక్క ప్రాముఖ్యత, మహిళా ఉద్యోగస్తులు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు వివరించారు. ఉద్యోగుల రాకపోకల యందు సి.ఐ తగు జాగ్రత్తలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. మడికొండ ఎస్సై దివ్య, కానిస్టేబుళ్లు జయరాజు, సాఫ్టవేర్ కంపెనీల యాజమాన్యం, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరంగల్ ట్రాఫిక్ సిఐని సన్మానించిన ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు




వరంగల్ (వాయిస్ టుడే) ఆగస్టు 8 వరంగల్ నగరం బట్టల బజార్ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు వరంగల్ నగర ట్రాఫిక్ సిఐ రామకృష్ణ ని పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు వరంగల్ బట్టల బజార్ ప్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఆటో స్టాండ్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ట్రాఫిక్ సిఐ కి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సిఐ వాహనదారులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఆటో స్టాండ్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేఘ రాజు ఎండీ పాష పసునూరి రాజు కే నరేష్ జి సంపత్ ఎ సతీష్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరే యాదగిరి గౌడ్ మృతి.. మరో ఇద్దరుకి తీవ్ర గాయాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట గుండ్లపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరే యాదగిరి గౌడ్ మృతి తో విషాద ఛాయలు.. బుధవారం తెల్లవారు జామున కారులో హైదరాబాద్ నుండి భువనగిరి సమీపంలో రాగానే వీరు ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా మూలమలుపు వద్ద ఉన్న చెట్టును ఢీ కొట్టింది దీంతో కారులో యాదగిరి గౌడ్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని. గాయాలైన వారిని అబులెన్స్ ద్వారా భువనగిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు. దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన యాదగిరి గౌడ్ మృతదేహానికి. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే రేవంత్ సర్కార్ లక్ష్యం అని తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో 31 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని మరియు ఇస్సిపేట గ్రామంలో 27లక్షల రూపాయలతో నిర్మించిన గోదాం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, టేస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ సంపెల్లి నర్సింగ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, డిసివో శైలజ, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్, డైరెక్టర్లు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అశ్వాపురంకి చెందిన విద్యార్థికి బంగారు పతకం

అశ్వాపురం/వాయిస్ టుడే న్యూస్ ఆగస్టు 8: తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో ఈనెల 7వ తేదీన జరిగిన రాష్ట్ర జావెలిన్ త్రో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రీన్ 16 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు విద్యార్థిని ఆఫ్రిన్ ను ఘనంగా సన్మానించి అభినందించారు, సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలలో రాణించి భవిష్యత్తులో ఇలాంటి పథకాలు మరెన్నో సాధించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## న్యాయవాదుల విధుల బహిష్కరణ

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 8) జనగాం బార్ సోసియేషన్ లో న్యాయవాదుల దంపతులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారి పిలుపు శాఖమేరకు కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు రేపు విధులు బహిష్కరిస్తూ జిల్లా కోర్టు భవనం ఎదుట నిరసన తెలియజేశారు. న్యాయవాదులపై పోలీసుల దాడి ఏమైన చర్యగా ఖండిస్తూ భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతమైతే ఉద్యమం ఉధృతం చేస్తామని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని న్యాయవాదుల పైన ఎవరైనా దాడికి పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, ఎమ్మెస్సార్ రవిచంద్ర, దూదిపాల రవికుమార్, సాదిక్ పాషా, ప్రవీణ్ కుమార్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం రేవంత్ పాలన

**రాష్ట్రం పైన ఏడు లక్షల కోట్ల అప్పు**

**అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం**

**కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, చిల్పూర్, వేలేరు మండలాలలో జరిగిన కార్యక్రమాలలో కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలేరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ వేలేరు మండలానికి చెందిన 9మంది లబ్ధిదారులకు 9లక్షల 1వెయ్యి 44 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను, 35 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 10 లక్షల 40 వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కేవలం 2 నెలల వ్యవధిలోనే స్టేషన్ ఘనపూర్ లో దాదాపు 500 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను, 750 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ది దారులకు అందజేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం పైన ఏడు లక్షల కోట్ల అప్పు ఉండి, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేద ప్రజలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. రాజకీయలకు అతీతంగా నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులను అందించబోతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించదమే నా లక్ష్యం అన్నారు. అధికారులు ఎవరైనా ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తే నా దృష్టికి తీసుకు రావాలని, వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.